| 01-12-2023 | ప్రాత:మురళి | ఓంశాంతి | "బాప్ దాదా" | మధువనం |
|---|---|---|---|---|

"మధురమైన పిల్లలూ - ఈ పాఠశాలలోకి రావడముతో మీకు ప్రత్యక్ష ఫలము యొక్క ప్రాప్తి లభిస్తుంది, ఒక్కొక్క జ్ఞాన రత్నము లక్షల విలువైన ఆస్తి వంటిది, వీటిని తండ్రి ఇస్తారు"

ప్రశ్న:- బాబా ఏ నషానైతే కలిగిస్తారో, అది ఎందుకు తగ్గిపోతుంది? నషా సదా కలిగి ఉండేందుకు యుక్తి ఏమిటి?

జవాబు:- ఎప్పుడైతే బయటకు వెళ్ళి కుటుంబ-పరివారము వారి ముఖాలను చూస్తారో, అప్పుడు నషా తగ్గిపోతుంది. నష్టోమోహులుగా అవ్వలేదు. నషా సదా ఎక్కి ఉండాలంటే, దాని కొరకు తండ్రితో ఆత్మిక సంభాషణ చేయడం నేర్చుకోండి. బాబా, మేము మీ వారిగా ఉండేవారము, మీరు మమ్మల్ని స్వర్గములోకి పంపించారు, మేము 21 జన్మలు సుఖాన్ని అనుభవించాము, మళ్ళీ దుఃఖితులుగా అయ్యాము. ఇప్పుడు మేము మళ్ళీ సుఖపు వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చాము. నష్టోమోహులుగా అయినట్లయితే నషా ఎక్కి ఉంటుంది.

పాట:- నీ దారిలోనే మరణించాలి (మర్నా తేరీ గలీ మే...)

ఓం శాంతి. ఇవి ఎవరి మాటలు? గోప గోపికలవి. ఎవరి గురించి ఈ విధంగా అంటారు? పరమపిత పరమాత్మ అయిన శివబాబా గురించి. పేరైతే తప్పకుండా కావాలి కదా. ఏమంటారంటే - బాబా, మీ కంఠహారంగా అయ్యేందుకు జీవిస్తూనే మేము మీకు చెందినవారిగా అవుతాము, మిమ్మల్నే స్మృతి చేయడం ద్వారా మేము మీ కంఠహారంగా అవుతాము. రుద్రమాల అయితే ప్రసిద్ధమైనది. ఆత్మలందరూ రుద్రుని మాల అని తండ్రి అర్థం చేయించారు. ఇది ఆత్మిక వృక్షము. అది మనుష్యుల వంశవృక్షము, ఇది ఆత్మల వృక్షము. వృక్షంలో సెక్షన్లు కూడా ఉంటాయి. దేవీ-దేవతల సెక్షన్, ఇస్లాముల సెక్షన్, బౌద్ధుల సెక్షన్. ఈ విషయాలను ఇంకెవరూ అర్థం చేయించలేరు. వీటిని గీతా భగవానుడే వినిపిస్తారు. వారే జనన-మరణ రహితుడు. వారిని అజన్మ అని అనలేరు. కేవలం వారు జనన-మరణాలలోకి రారు. వారికి స్థూలమైన లేక సూక్ష్మమైన శరీరం లేదు. మందిరాలలో కూడా శివలింగాన్నే పూజిస్తారు, వారినే పరమాత్మ అని అంటారు. దేవతల ముందుకు వెళ్ళి మహిమను గానం చేస్తారు. బ్రహ్మా పరమాత్మాయ నమః అని ఎప్పుడూ అనరు. శివుడినే సదా పరమాత్మగా భావిస్తారు. శివ పరమాత్మాయ నమః అని అంటారు. అది మూలవతనము, ఆ తర్వాత సూక్ష్మవతనము మరియు ఇది స్థూలవతనము.

పరమాత్మ సర్వవ్యాపి అన్న జ్ఞానం ఇక్కడ లేదని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. ఒకవేళ ఇతనిలో కూడా పరమాత్మ ఉన్నట్లయితే ఇతడిని పరమాత్మాయ నమః అని అనాలి. శరీరంలో ఉన్నప్పుడు పరమాత్మాయ నమః అని అనరు. వాస్తవానికి మహానాత్మ, పుణ్యాత్మ, పాపాత్మ... అన్న పదాలే ఉన్నాయి. మహాన్ పరమాత్మ అని అనరు. పుణ్య పరమాత్మ లేక పాప పరమాత్మ అన్న పదాలు కూడా లేవు. ఇవి అర్థం చేసుకోవలసిన విషయాలు కదా. ఈ పాఠశాలలోకి రావడం ద్వారా ప్రత్యక్ష ఫలాన్ని ఇచ్చే ప్రాప్తి లభిస్తుందని కేవలం పిల్లలైన మీకే తెలుసు. ఈ చదువు ద్వారా మనము భవిష్యత్తులో దేవీ-దేవతలుగా అవుతాము, ఇంకెవ్వరూ ఈ విధంగా అనలేరు. మనుష్యుల నుండి దేవతలుగానైతే మీరే అవుతారు. దేవతలలో ప్రసిద్ధమైనవారు లక్ష్మీ-నారాయణులు, అందుకే సత్యనారాయణ కథ అని అంటారు. నారాయణునితోపాటు లక్ష్మి అయితే తప్పకుండా ఉంటారు. సత్య రామ కథ అని అనరు. సత్యనారాయణ కథ అనే అంటారు. అచ్ఛా, దాని ద్వారా ఏమవుతుంది? నరుని నుండి నారాయణునిగా అవుతారు. బ్యారిస్టర్ ద్వారా బ్యారిస్టర్ కథను విని బ్యారిస్టర్ అవుతారు. ఇక్కడకు మీరు భవిష్య 21 జన్మల ప్రాప్తి కొరకు వస్తారు. ఎప్పుడైతే సంగమయుగము ఉంటుందో, అప్పుడే భవిష్య 21 జన్మల ప్రాప్తి కూడా లభిస్తుంది. తండ్రి నుండి సత్యయుగ రాజధాని యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు మనం వచ్చామని మీకు తెలుసు. కానీ మొట్టమొదట శివబాబా మన తండ్రి అన్న నిశ్చయం పక్కాగా ఉండాలి. ఈ బ్రహ్మాకు కూడా వారే తండ్రి. కావున బి.కె.లకు తాతగారు అవుతారు. ఈ తండ్రి అంటారు - ఇది నా ఆస్తి కాదు, తాతగారి ఆస్తి మీకు లభిస్తుంది. శివబాబా వద్ద జ్ఞాన రత్నాల ధనము ఉంది. ఒక్కొక్క రత్నము లక్షల విలువ చేసే ఆస్తి వంటిది. దీని విలువ ఎంత గొప్పదంటే 21 జన్మల కొరకు రాజ్యభాగ్యము అనేది ఎవరి స్వప్నములో కూడా ఉండదు. లక్ష్మీ-నారాయణులు మొదలైనవారి పూజలనైతే చేస్తూనే వచ్చారు కానీ వారు ఆ పదవిని ఎలా పొందారు అనేది ఎవరికీ తెలియదు. సత్యయుగ ఆయువు లక్షల సంవత్సరాలు అనేసారు, అందుకే ఏమీ అర్థం చేసుకోలేరు. వారు రాజ్యం చేసి 5000 సంవత్సరాలైందని ఇప్పుడు మీకు తెలుసు. తర్వాత ఒకటవ సంవత్సరం

నుండి ప్రారంభమైన కథగా చెప్పబడుతుంది. లాంగ్, లాంగ్ ఎగో... (అనగనగా) ఈ భారత్ లోనే లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. భారత్ ను బహిష్త్, స్వర్గము అని అంటారు. ఇది ఎవరి బుద్ధిలోనూ లేదు. కల్పము యొక్క ఆయుమ 5000 సంవత్సరాలని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. ఈ శాస్త్రాలలో ఏదైతే వ్రాసారో అదంతా కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. వీటిని వినడం వల్ల ఏ పరిణామము లభించలేదు. ఎన్ని వేడుకలను జరుపుతారు. జగదాంబ ఒక్కరే కానీ వారి మూర్తులను ఎన్ని తయారుచేస్తారు. జగదాంబ సరస్వతి, బ్రహ్మా పుత్రిక, అంతేకానీ 8-10 భుజాలైతే లేవు. తండ్రి అంటారు, ఇవన్నీ భక్తి మార్గపు పెద్ద సామాగ్రి. జ్ఞానంలో ఇవేమీ లేవు, మౌనంగా ఉండాలి, తండ్రిని స్మృతి చేయాలి. బాబాను అసలు ఎప్పుడూ చూడను కూడా చూడని కుమార్తెలు ఎందరో ఉన్నారు. వారు ఇలా వ్రాస్తారు - బాబా, మీకు నేను తెలియదు కానీ నాకు మీరు బాగా తెలుసు, మీరు ఆ బాబాయే, మేము మీ నుండి వారసత్వాన్ని తీసుకునే తీరుతాము. ఇంట్లో కూర్చొని కూడా ఎంతోమందికి సాక్షాత్కారాలు జరుగుతాయి. సాక్షాత్కారాలు జరగకపోయినా కూడా వ్రాస్తూ ఉంటారు, స్మృతిలో పూర్తిగా లవలీనమైపోతారు. తండ్రియే సద్గతిదాత, వారిని ఎంతగా ప్రేమించాలి. తల్లి-తండ్రులకు పిల్లలు పూర్తిగా హత్తుకుపోతారు ఎందుకంటే తల్లి-తండ్రులు పిల్లలకు ఎంతో సుఖాన్ని ఇస్తారు. కానీ ఈ రోజుల్లోని తల్లి-తండ్రులు సుఖాన్ని ఇవ్వరు, ఇంకా వికారాలలో చిక్కుకునేలా చేస్తారు. తండ్రి అంటారు - గతం గతః. ఇప్పుడు మీకు శిక్షణ లభిస్తుంది - పిల్లలూ, కామవికారపు విషయాలను వదిలి పవిత్రంగా అవ్వండి ఎందుకంటే ఇప్పుడు మీరు కృష్ణపురిలోకి వెళ్ళాలి. శ్రీకృష్ణుని రాజ్యం సత్యయుగంలోనే ఉంది. మనుష్యులు శ్రీకృష్ణుడిని ద్వాపరములో చూపించారు. సత్యయుగ యువరాజు ద్వాపరములోకి వచ్చి గీతను వినిపిస్తారా. అతను శ్రీనారాయణునిగా అయి సత్యయుగంలో రాజ్యం చేయాలి.

భగవానువాచ - ఈ సమయంలో మనుష్యమాత్రులందరూ అసురీ స్వభావం కలవారిగా ఉన్నారు. వారిని దైవీ స్వభావం కలవారిగా తయారుచేసేందుకే గీతా భగవానుడు వస్తారు. ఆ తండ్రికి బదులుగా కొడుకు పేరును వ్రాసేసారు, అంతేకాక ఆ కొడుకును ద్వాపరములోకి తీసుకువచ్చారు. ఇది కూడా పెద్ద పొరపాటు. అప్పుడిక యాదవులు మరియు పాండవులు నిరూపించబడరు. తండ్రి అంటారు - పిల్లలూ, మీరు ఉన్నతమైన దైవీ కులానికి చెందినవారిగా ఉండేవారు, మరి మీరు ఇటువంటి పరిస్థితికి ఎలా చేరుకున్నారు? ఇప్పుడు మిమ్మల్ని మళ్ళీ దేవతగా తయారుచేస్తాను. మనుష్యులు మనుష్యులను స్వర్గానికి రాజుగా తయారుచేయలేరు. మనుష్యులు ఏమైనా స్వర్గ స్థాపన చేస్తారా. ఆత్మను పరమాత్మ అని అనడం ఎంత పెద్ద పొరపాటు. సన్యాసులు మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయలేరు. ఇది ఒక్క తండ్రి పనే. ఆర్యసమాజం వారు ఆర్యసమాజం వారిగా తయారుచేస్తారు, క్రిస్టియన్లు క్రిస్టియన్లుగా తయారుచేస్తారు. మీరు ఎవరి వద్దకు వెళ్తే వారు అదే విధంగా తయారుచేస్తారు. దేవతా ధర్మం సత్యయుగంలోనే ఉంది, కావున తండ్రి సంగమయుగంలో రావలసి ఉంటుంది. ఇది మహాభారత యుద్ధము, ఈ యుద్ధము ద్వారానే మీకు విజయం లభిస్తుంది. వినాశనం తర్వాత మళ్ళీ జయజయకారాలు జరుగుతాయి. వినాశనం కూడా తప్పకుండా జరగనున్నదని మీకు తెలుసు. ఈ రోజు ఎవరైనా సింహాసనంపై కూర్చుంటే వారిని దింపడానికి పెద్ద ఆలస్యం చేయరు. దీనిని స్వర్గము అని అంటారా? ఇదైతే పూర్తి నరకము. దీనిని స్వర్గము అని అనడము పొరపాటే. మనుష్యులు ఎంత దుఃఖితులుగా ఉన్నారు. ఈ రోజు ఎవరైనా జన్మిస్తే సంతోషము-సుఖము, మళ్ళీ మరణిస్తే దుఃఖము. ఇక్కడ అందరి నుండి నష్టోమోహులుగా అవ్వవలసి ఉంటుంది. లేదంటే బాబా సేవకు వెళ్ళండి అని ఎప్పుడూ చెప్పరు. బాబా అంటారు, నేనైతే నష్టోమోహాగా ఉన్నాను, నేను దేని పట్లనైనా మోహాన్ని ఎందుకు ఉంచుకోవాలి, నేను ఏమైనా గృహస్థినా.

తప్పకుండా ఈ ప్రపంచానికి నిప్పు అంటుకోనున్నదని పిల్లలైన మీకు తెలుసు. వినాశనానికి సమయమేమైనా పడుతుందా. మీరు ఎక్కడైనా భాషణ చేసేటప్పుడు - మీరు వచ్చి అనంతమైన తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి అని అర్థం చేయిస్తారు. హద్దు తండ్రి నుండి హద్దు వారసత్వం లభిస్తుంది. మీరు ఈ నరకంలో 63 జన్మలు తీసుకున్నారు. నేను 21 జన్మల కొరకు మీకు స్వర్గ వారసత్వాన్ని ఇచ్చేందుకు వచ్చాను. ఇప్పుడు రావణుని వారసత్వం మంచిదా లేక రాముని వారసత్వం మంచిదా? ఒకవేళ రావణునిది మంచిదైతే అతడిని ఎందుకు కాలుస్తారు? శివబాబాను ఎప్పుడైనా కాలుస్తారా? శ్రీకృష్ణుడిని ఏమైనా కాలుస్తారా. ఇది రావణ సాంప్రదాయము, వికారాల ద్వారా జన్మ తీసుకుంటారు. ఇది వేశ్యాలయము, విషయసాగరము. అది నిర్వికారీ ప్రపంచము, శివాలయము, అమృతసాగరము. క్షీరసాగరములో విష్ణువును చూపిస్తారు కదా. ఇప్పుడు క్షీర సాగరము (పాల సముద్రము) అనేది ఏమైనా ఉంటుందా. పాలు గోవు నుండి వెలువడుతాయి. ఈశ్వరుడు సర్వవ్యాపి అని అంటారు, మళ్ళీ తమను తాము శివోహమ్ అని చెప్పుకుంటారు ఎందుకంటే వారు స్వయం పవిత్రంగా ఉంటారు. మీలో

ఈశ్వరుడు ఉన్నారు అని ఇతరులతో ఏమైనా అంటారా. మీలో ఈశ్వరుడు లేరు ఎందుకంటే మీరు పతితులు అని అంటారు. ఆత్మ అంటుంది - నేను ఇప్పుడు పరమపిత పరమాత్మ ద్వారా పావనంగా అవుతున్నాను, మళ్ళీ పావనంగా అయి రాజ్యం చేస్తాను. మీరు అనేక సార్లు వారసత్వాన్ని తీసుకున్నారు మరియు పోగొట్టుకున్నారు. ఈ డ్రామా చక్రము బుద్ధిలో కూర్చుండిపోయింది. మీరందరూ పార్వతులు, నేను శివుడిని అని తండ్రి అర్థం చేయిస్తారు. కథలు మొదలైనవన్నీ ఇక్కడి విషయాలే. సూక్ష్మవతనంలో కథలు మొదలైనవి ఉండవు. అమరపురికి అధిపతులుగా చేయడానికి అమరకథను మీకు వినిపిస్తారు. అది అమరలోకము, అక్కడ సుఖమే సుఖము ఉంటుంది, మృత్యులోకములో ఆదిమధ్యాంతాలు దుఃఖము ఉంటుంది. ఎంత బాగా అర్థం చేయిస్తారు. ఎవరైతే కల్పక్రితము తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకున్నారో, వారి పురుషార్థమే ఇప్పుడు కొనసాగుతుంది. ఈ సమయం వరకు ఏ మిషనరీ అయితే కొనసాగుతుందో, ఇంతకుముందు కూడా ఇంతే కొనసాగింది. మీరు సేవలో చల్లబడి ఉన్నారు అని బాబా అంటారు కానీ - కల్పక్రితము మీరు ఏ సేవనైతే చేసారో అదే చేస్తారు అని అర్థం చేయిస్తారు కూడా. అయినా పురుషార్థం చేస్తూ ఉండండి. చిన్న-చిన్న దీపాలను తుఫానులు కదిలించివేస్తాయి. అందరి నావికుడూ ఒక్కరే. నా నావను తీరానికి చేర్చండి... అన్న నానుడి కూడా ఉంది. డ్రామా విధి ఈ విధంగా తయారై ఉంది. అందరూ ఆ పాత ప్రపంచం వైపుకు వెళ్తున్నారు. ఇక్కడ కొద్దిమందే ఉన్నారు. మీరు ఎంత కొద్దిమంది. చివరిలో ఎంతోమంది ఉంటారు కానీ రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. అదంతా రావణ సాంప్రదాయము. తండ్రి ఎంతో నషాను కలిగిస్తారు కానీ బయటకు వెళ్ళి కుటుంబ-పరివారము వారి ముఖాలను చూసేటప్పటికి నషా తగ్గిపోతుంది. ఇలా జరగకూడదు. మీరు తండ్రితో ఆత్మిక సంభాషణ చేయండి అని ఆత్మలకు చెప్పడం జరుగుతుంది - బాబా, మేము మీకు చెందినవారిగా ఉండేవారము, మీరు స్వర్గములోకి పంపించారు, 21 జన్మలు రాజ్యం చేసాము, మళ్ళీ 63 జన్మలు దుఃఖాన్ని పొందాము, ఇప్పుడు మేము మీ నుండి వారసత్వాన్ని తీసుకునే తీరుతాము. బాబా, మీరు ఎంత మంచివారు, మేము మిమ్మల్ని అర్ధకల్పము మర్చిపోయాము. బాబా అంటారు, ఇది అనాదిగా తయారై-తయారుచేయబడిన డ్రామా, ఇది నా డ్యూటీ కూడా, నేను కల్ప-కల్పము వచ్చి పిల్లలైన మిమ్మల్ని మాయ నుండి విముక్తులను చేసి బ్రాహ్మణులుగా తయారుచేసి సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని వినిపిస్తాను, ఎప్పుడైతే స్వర్గము తయారుచేయవలసి ఉంటుందో అప్పుడే నేను వస్తాను. మీరు ఇప్పుడు ఫరిశ్తాలుగా అవుతున్నారు. పవిత్రతను కూడా సాక్షాత్కారము చేయిస్తారు. మీరు నష్టోమోహులుగా కూడా అవ్వాలి. బాబా, మేము సేవ చేయడానికి వెళ్ళాలా అని ఒకవేళ బాబాను ఎవరైనా అడిగితే బాబా అంటారు - ఒకవేళ మీరు నష్టోమోహులుగా ఉన్నట్లయితే మీరు యజమాని, ఎక్కడికి కావాలన్నా వెళ్ళండి, ఎందుకు తికమకపడతారు? మీరు యజమాని, అంధులకు దారిని తెలియజేయాలి. నష్టోమోహులుగా లేరు కాబట్టే అడుగుతారు. నష్టోమోహులుగా ఉంటే వెంటనే పరుగుపెడతారు, వారు ఆగి ఉండలేరు. ఇది పెద్ద గమ్యము. తండ్రి సర్వీసబుల్ పిల్లలపై బలిహారమవుతారు. మొదటి నెంబరులో ఈ బాబా ఉన్నారు కదా. త్యాగమైతే అందరూ చేస్తారు కానీ ఎంతైనా వీరిదే ఫస్ట్ నంబరు.

బాబా అంటారు - దేహీ అభిమానులుగా అవ్వండి అనగా స్వయాన్ని అశరీరిగా భావించండి. అనంతమైన తండ్రి మీకు 21 జన్మల వారసత్వాన్ని ఇస్తారు. అచ్ఛా, వారు ఎలా వస్తారు? బ్రహ్మ ముఖము ద్వారా రచనను రచిస్తారు అని రాయబడి కూడా ఉంది కావున తప్పకుండా బ్రహ్మలోకే వస్తారు. బ్రహ్మనే ప్రజాపిత అని అంటారు కావున మీరు వచ్చి ఆ అనంతమైన తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి. ఈ విషయాలను అర్థం చేయించడానికి సిగ్గుపడాల్సిన విషయమేమీ లేదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బ్రహ్మాబాబా సమానముగా త్యాగములో ముందు నంబరులోకి వెళ్ళాలి. రుద్రుని కంఠహారముగా అయ్యేందుకు జీవిస్తూనే బలిహారమవ్వాలి.

2. సర్వీసబుల్ గా అయ్యేందుకు నష్టోమోహులుగా అవ్వాలి. అంధులకు దారి తెలియజేయాలి.

వరదానము:- మనస్సు యొక్క సంతోషము ద్వారా అనారోగ్యాలను దూరముగా పారద్రోలే ఎవర్ హెల్దీ భవ

మనస్సు సంతోషముగా ఉన్నట్లయితే ప్రపంచము సంతోషముగా ఉంటుంది అని అంటూ ఉంటారు,

మనస్సు యొక్క అనారోగ్యముతో శరీరము కూడా పాలిపోతుంది. మనస్సు సరిగ్గా ఉన్నట్లయితే శారీరక వ్యాధి కూడా అనుభవమవ్వదు. శరీరము అనారోగ్యముగా ఉన్నా సరే మనస్సు ఆరోగ్యముగా ఉంది ఎందుకంటే మీ వద్ద సంతోషమనే గొప్ప ఔషధముంది. ఈ ఔషధము అనారోగ్యాన్ని పారద్రోలుతుంది, మరపింపజేస్తుంది. కావున మనస్సు సంతోషముగా ఉన్నట్లయితే ప్రపంచము సంతోషముగా ఉంటుంది, జీవితము సంతోషముగా ఉంటుంది, అందుకే ఎవర్ హెల్దీ (సదా ఆరోగ్యవంతులు) గా ఉన్నారు.

స్లోగన్:- సమయము యొక్క మహత్వాన్ని తెలుసుకున్నట్లయితే సర్వ ఖజానాలతో సంపన్నముగా అవుతారు.